# ఆదిలాబాద్-మంచిర్యాల



# సూర్య

www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



సోమవారం 28 అక్టోబర్ 2024 , పేజీలు 06


# నంబర్‌లేని బండ్ల పై పోలుసులు జరా నజర్ వేయారా..?

**- అధిక స్పీడ్‌తో రోడ్ల పై హల్ చల్ - బయబ్రాంతులకు గురవుతున్న సామాన్యులు - ప్రమాదాలు జరిగితే బాధ్యత ఏవరు వహిస్తారు - పోలీసుల అలసత్వంతో పేట్రేగి పోతున్న వాహనదారులు**

**మంచిర్యాల ప్రతినిధి,27అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా పోకీరులు నడుపుతున్న వాహణాలకు ఏలాంటి నంబర్ లేకుండా రోడ్ల పై హల్ చల్ చేస్తున్నారు.వీరి ఆగడాలను ఆరికట్టాల్సిన పోలీసులు అలసత్వం వహించడంతో పోకీరీలు మరింత రెచ్చి పోతున్నారని ప్రజలు పేర్కోంటున్నారు.రోడ్ల పై ఇష్టారీతిన అధిక స్పీడుతో వాహనాలను నడపడంతో సామాన్య వాహన చోదకులు బయబ్రాంతులకు గురవుతున్నారు.దీంతో కొందరు వాహనాలు అదుపు తప్పే ప్రమాదం లేకపోలేదని అంటున్నారు.పోకీరీల ఆగడాలకు అడ్డు కట్ట వేయకపోతే ప్రమాదాలు జరిగే అవకాశాలు అధికంగా ఉన్నాయని ప్రజలు పేర్కోంటున్నారు.



**ప్రమాదాలు జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారు...?**

అధిక స్పీడుతో పోకీరుల నడుతున్న వాహనాలతో ప్రమాదాలు జరిగితే వాహనాన్ని గుర్తించేది ఏలా..?అని ప్రజలు వాపోతున్నారు.అధిక స్పీడుతో వెళ్ళిన వాహనాన్ని ఎవరైనా గుర్తించాలంటే కనీసం వాహనానికి నంబరు ఉంటే గుర్తించడం జరుగుతుంది.కానీ ఈ వాహనాలకు ఏలాంటి నంబర్ లేక పోవడంతో ప్రమాదం వాటిల్లితే బాధ్యత ఎవరు వహిస్తారు?బాధితిడుకి న్యాయం జరిగేది ఏలా?అని ప్రజలు పోలీసులను ప్రశ్నిస్తున్నారు.



**ఫైన్‌ల పై ఉన్న శ్రద్ధ వాహనాలను నియంత్రించడంలో చూపాలి..**

రోడ్డు భద్రతలో భాగంగా వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులకు నంబర్ లేని వాహనాలు కనిపించడంలేదా..? అని ప్రజలు ఆరోపిస్తున్నారు.రోడ్ల పై వాహనాలను ఆపి హెల్మెట్,ధృవీకరణ పత్రాలను చూపించు అని హడా విడి చేసే ట్రాఫిక్ పోలీసులకు ఏలాంటి నంబర్ లేకుండా అధిక వేగంతో వెలుతున్న వాహనాలు కనిపించడంలేదా అని పోలీసుల వైఖరిని నిరసిస్తున్నారు.రోడ్ల పై సామాన్యుల పైననే ప్రతాపం తప్పా ఇలాంటి వాహనాల పై చూపకపోవడంతో ట్రాఫిక్ పోలీసులను తీరును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.ఫైన్‌లను వసూలు,హెల్మెట్ లేని వాహనాలను పోటోలు తీయడంతో చూపుతున్న శ్రద్ధలో కొంచమైన నంబర్ లేని వాహనాల పై చూపి నియంత్రించాలి ప్రజలు కోరుతున్నారు.

**పోలీసుల అలసత్వంతోనే పేట్రేగి పోతున్న పోకీరీలు...**

నంబర్ లేని వాహనాలను నియంత్రించడంతో పోలీసులు అలసత్వాన్ని ప్రదర్శించడంతోనే పోకీరీలు పేట్రేగి పోతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.శాంతి భద్రలను కాపాడంతో పోలీసులు చేస్తున్న సేవలు హర్షించదగ్గవే అయినప్పటకి పోకీరీలను నియంత్రించడంలో చేస్తున్న అలసత్వం అపవాదును ఎదుర్కోంటున్నారు.ఇప్పటికైనా జిల్లాలో నంబర్ లేకుండా రోడ్ల పై తిరుగుతున్న వాహనాలను నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు.ప్రజల కోరికను ఏ మేరకు తీరుస్తారో వేచి చూడాల్సిందే...!

## ప్రగతి మైదానంను పట్టించుకోండి

**- నడవడానికి కష్టంగా ఉన్న, వాకింగ్ ట్రాక్**

**- పనిచేయాని ఇండోర్ జిమ్**

**- పట్టించుకోని సింగరేణి అధికారులు**

**శ్రీరాంపూర్, అక్టోబర్ 27, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియాలో ఉన్న ప్రగతి మైదానాన్ని పట్టించుకోవాలని, సింగరేణి ఆఫీసర్లను కార్మిక కుటుంబాలు కోరుతున్నాయి. రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడా పోటీలకు అతిథ్యమిచ్చిన ప్రగతి మైదనం, ప్రస్తుతం క్రీడాకారులు అడుకోవాడనికి అనుకులంగ లేకపోవడం విచారకరమని పలువురు చర్చించుకుంటున్నారు. నడవడానికి కష్టంగా ఉన్న వాకింగ్ ట్రాక్, ఇప్పటికీ పని చేయని ఇండోర్ జిమ్ ఉంది అని, అనేక మంది యువతకు ఉద్యోగాలు అందించిన ఈ ప్రగతి మైదానం పై, ఆఫీసర్లు నిర్లక్ష్యం వహిస్తున్నారని, పలువురు కార్మికులు, యువకులు అనుకుంటున్నారు.

**కార్మిక సంక్షేమం ఎక్కడ.....?**

సింగరేణి గని కార్మికుల సంక్షేమం కోసం లక్షల రూపాయులు ఖర్చు చేస్తున్నామని చేప్పుకుంటున్నా, యాజమాన్యం, కార్మిక కుటుంబాలు, రిటైర్డు కార్మికులకు ఉపయోగపడే ప్రగతి మైదానంను మాత్రం, పట్టించుకోవడం లేదనే వాదన ఉంది. యువత, కార్మికుల కోసం ఉపయోగపడే ఇండోర్ జిమ్ తుప్పుపట్టి, వాడకంలో లేకపోవడంతో యువత ఇబ్బంది పడుతున్నారు. అలాగే, ప్రగతి మైదానంలో ఉన్న వాకింగ్ ట్రాక్ నడవడానికి, విలులేకుండా గుంతలమాయం కావడంతో, రిటైర్డ్ కార్మికులు ఆదివారం వాకింగ్ ట్రాక్ చూట్టు ఉన్న చెట్టు కొమ్మలను తోలగించి, గుంతలను పూడ్చారు. ఇప్పటికైన సింగరేణి ఆఫీసర్లు దృష్టి నిలిపి ప్రగతి మైదానం ను ఆటలకు, వాకింగ్ ట్రాక్ అనుకూలంగా, మరమ్మతులు చేయాలని కార్మిక కుటుంబాలు కోరుకుంటున్నారు.





**నిప్రభుత్వం వెంటనే**

## ఉధ్యమ కారుల ఆకాంక్షలను నెరవేర్చాలి

**బోథ్, అక్టోబర్ 27,సూర్య మేజర్ న్యూస్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తెలంగాణ ఉద్యమ కారుల ఆకాంక్షలను నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు రావుల శంకర్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆదేశానుసారం జిల్లా, మండల కేంద్రాల్లో ప్రెస్ మీట్ లు పెట్టామన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టో లో ఉద్యమ కారులకు ప్రాధాన్యతనిస్తూ, వారి సమస్యలను తీర్చడానికి ముందుటామని హామి ఇచ్చారన్నారు.తొమ్మిది నెలల కాలం గడిచినా ఉద్యమ కారుల సమస్యలు అలానే ఉన్నాయన్నారు.వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమ కారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు , ఉద్యమ కారులందరికి 250 గజాల ఇల్ల స్థలాలు, హెల్తు కార్డులు,..మిగితా...2లో

మిగితా...2లో

సూర్య

సోమవారం 28 అక్టోబర్ 2024

ప్రభుత్వం వెంటనే

## ఉద్యమ కారుల ఆకాంక్షలను నెరవేర్చాలి

మొదటి పేజీ తరువాయి...

ఫ్రీ బస్సు సౌకర్యం, ఉద్యమ కారులకు గుర్తింపు కార్డులతో పాటు అమరులైన ఉద్యమ కారుల కుటుంబాలకు ఇంటికో ఉద్యోగం,అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉద్యమ కారులు సురేష్ వైద్య,అప్పాల శ్రీనివాస్ రెడ్డి, సంగు స్వామి, బ్రహ్మానందం,తక్కల శ్రీనివాస్ రెడ్డి,ఎన్.గంగయ్య,జె.ఆనంద్ ,సమీర్,రావూఫ్, సత్యనారాయణ, దాస్,తిరుమల్,సగీర్, ఇమ్రాన్,ఇస్మైల్ సంతోష్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ఏలేటి జీవన్ రెడ్డిని

## పరామర్శించిన బలరాం జాదవ్

**బోథ్, అక్టోబర్ 27,సూర్య మేజర్ న్యూస్**



నేరడిగొండ మండలం తేజాపూర్ గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు ఏలేటి జీవన్ రెడ్డి కుమారుడు మనోజ్ రెడ్డి చనిపోయారని విషయం తెలుసుకున్న రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.అలాగే బోథ్ మండలం కౌట గ్రామానికి చెందిన వెన్నెల భూమన్నకి ఆరోగ్యం బాగాలేక హాస్పిటల్ లో చికిత్స చేయించుకుని ఇంటికి వచ్చారని విషయం తెలుసుకుని పరామర్శించడం జరిగింది బలరాంతోపాటు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు స్వామి, మాజీ సర్పంచ్ గంగాధర్ , జిల్లానాయకులు అశోక్ , రమేష్, రమణ మరియు తదితరులు ఉన్నారు.

## అనుమతులు లేకుండా తరలిస్తున్న వడ్లు పట్టివేత

**చింతలమనేపల్లి,అక్టోబర్ 27, సూర్య మేజర్ న్యూస్**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, కాగజ్ నగర్ డీఎస్పీ రామానుజం, కౌటాల సిఐ ముత్యం రమేష్ ల ఆదేశాల మేరకు చింతలమానేపల్లి మండలం మహారాష్ట్ర సరిహద్దు



గూడెం చెక్ పోస్ట్ వద్ద ఎలాంటి అనుమతులు లేకుండా మహారాష్ట్ర నుండి తెలంగాణ కు ఐచర్ వ్యాన్ లో తరలిస్తున్న 80 క్వింటల్ల వడ్లను ఆదివారం పట్టుకోవడం జరిగింది. కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల ఆదేశాలమేరకు విచారణ కోరుతూ సివిల్ సప్లై అధికారులకు అప్పచెప్పడం జరిగిందని ఎస్ఐ ఇస్లవత్ నరేష్ తెలిపారు.

## ఘనంగా గజ్జె పూజ మహోత్సవం





**శ్రీరాంపూర్, అక్టోబర్ 27, సూర్య మేజర్ న్యూస్:**
నస్పూర్‌లోని అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీ శార్వాణి కూచిపూడి నృత్యాలయం వారు ఆదివారం విద్యార్థులకు డాక్టర్ భార్గవి పేరం చే గజ్జె పూజ నిర్వహించారు. కూచిపూడి నృత్యంలో శిక్షణ పొందుతున్న 20 మంది విద్యార్థులకు, వేద పండితుల సమక్షంలో శాస్త్రీయ పద్ధతిలో, అంగ రంగ వైభవంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గజ్జె పూజ అనంతరం 40 మంది విద్యార్థులతో చేసిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. సంప్రదాయ వేషధారణ లో



చిన్నారులు చేసిన నృత్యం చూపురులని ఎంత గానో ఆకట్టుకుంది.ఈ సందర్భంగా గురువు డాక్టర్ భార్గవి పేరం మాట్లాడుతూ కూచిపూడి నృత్యంలో ఎక్కువ మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చి, వారిని ఉన్నత స్థాయిలో ఉంచడమే తమ లక్ష్యం అని, తన వద్ద విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు, కేవలం రాష్ట్ర స్థాయిలోనే కాకుండా, జాతీయ స్థాయిలో కూడా గుర్తింపు వచ్చే లాగ శిక్షణ ఇస్తున్నాము అని తెలిపారు. దేశ విదేశాల్లో 750 పైగా ప్రదర్శనలు ఇచ్చానని, అనేక రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయిలో,ఎన్నో అవార్డులు సాధించారని తెలిపారు.నస్పూర్‌లో శ్రీ శార్వాణి కూచిపూడి నృత్యలయం స్థాపించి,అనేక మంది విద్యార్థులకు కూచిపూడిలో శిక్షణ ఇస్తున్నారని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, మంచిర్యాల జిల్లా నృత్య సంఘం అధ్యక్షులు రాకం సంతోష్ , తదితరులు పాల్గొన్నారు.

## ఆసిఫాబాద్ మండల పాస్టర్స్ నూతన కార్యవర్గ కమిటీ ఎన్నిక



**ఆసిఫాబాద్, 27 అక్టోబర్ ,సూర్య మేజర్ న్యూస్**

కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని బెతేల్ ప్రార్థన మందిరంలో ఆదివారం నియోజకవర్గ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అసిఫాబాద్ మండల కమిటీ ఎన్నిక చేయడం జరిగింది. ఈ సమావేశంలో సీనియర్ దైవ సేవకులు నియోజకవర్గ కమిటీ సభ్యులు పాల్గొని ప్రేమ పూర్వక సంభాషణ పవిత్ర గ్రంథ పఠణ ,ప్రార్థనలు చేసి ఆసిఫాబాద్ మండల కమిటీ ఎన్నిక చేయడం జరిగింది. మండల గౌరవ అధ్యక్షులుగా రెవ. కే. జాషువా , మండల అధ్యక్షులుగా రెవ. ఆర్ .ఎం. విల్సన్ , ఉపాధ్యక్షులుగా రెవ.పి .జాన్ పాల్ , కార్యదర్శిగా రెవ.ఆర్ . ప్రిన్స్ సుప్రీం , ఉప కార్యదర్శిగా రెవ. యు .నిరీక్షణ ,కోశాధికారిగా రెవ.బి. రాజు ,లను ఏకగ్రీవ ఎన్నిక చేయడం జరిగింది.

బాణాసంచా విక్రయాలకు

## అనుమతి తప్పనిసరి

**- దీపావళికి భద్రతా ప్రమాణాలు పాటించాలి - ప్రజల క్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రాబోయే దీపావళిని ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలి**

**- జిల్లా.. ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల**

**నిర్మల్ అక్టోబర్ 27, సూర్య మేజర్ న్యూస్**

అనుమతులు లేకుండా బాణాసంచా దుకాణాలను ఏర్పాటు చేసినట్లయితే ప్రేలుడు పదార్థాల చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిర్మల్ జిల్లా పట్టణ పరిసర ప్రాంత పరిధి లోని ఆయా గ్రామాలలో ఎలాంటి అనుమతులు లేకుండా బాణాసంచా దుకాణాలను ఏర్పాటు చేసిన, సరైన భద్రతా ప్రమాణాలు లేకుండా దుకాణాలు ఏర్పాటు చేసిన, విక్రయాలు జరిపిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. దీపావళిని పురస్కరించుకుని బాణాసంచా తయారీ, విక్రయదారులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా విక్రయాలు జరిపితే చట్టప్రకారం వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్పీ అన్నారు.











పేద కుటుంబానికి

## యూత్ ఫర్ సొసైటి టీమ్ సభ్యుల చేయూత

**మందమర్రి, అక్టోబర్ 27, సూర్య మేజర్ న్యూస్.**

నిరుపేద కుటుంబానికి యూత్ ఫర్ సొసైటీ టీం సభ్యులు అండగా నిలిచారు. ఆదివారం పట్టణంలోని 3వజోన్ లో నివసిస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన తంగెళ్లపల్లి రాజేందర్ చారి అనేక నెలలుగా పేదరికం, పక్షవాతంతో అనారోగ్యం బారిన పడటంతో ఇల్లు గడవడం భారంగా మారి బాధపడుతున్నాడని తెలుసుకుని, కష్టాల్లో ఉన్న ఆ కుటుంబానికి యూత్ ఫర్ సొసైటీ టీం సభ్యులు ముందుకు వచ్చి తమ వంతు బాధ్యతగా బియ్యం నిత్యావసర సరుకులను అందించారు. రాజేందర్ చారికి భార్య పుష్పలత, కూతురు కొడుకు ఉన్నాడు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు మాట్లాడుతూ భవిష్యత్తులో నిరుపేద కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ సొసైటీ టీం సభ్యులు పాల్గొన్నారు.



# ఇచ్చోడలో ఘనంగా వెడ్మ రాము 37 వర్ధంతి





**ఇచ్చోడ అక్టోబర్ 27 సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రం లోని వెడ్మ రాము వర్ధంతి ఘనంగా జరిగింది నైజాం నిరంకుశ పాలనలో ఆదివాసుల పై జులు చేస్తు అదికారాన్ని చాలయిస్తున్న క్రమంలో ఆదివాసి పులి బిడ్డ కొమురం భీమ్ , కొమురం సూరుకి వెడ్మ రాము గుడెలను ఎకం చెసి నిజాం సర్కర్ పై దండెత్తి గెరిల్లా యుద్ధన్ని చెసి. జల్ జంగల్ జమిన్ కోసం పోరాడిన వీరులకు వారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. మహనీయుల ఆశయాలను వారు చేసిన త్యాగాలను రాబోయే తరాలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉంది అని ఆదివాసి బిరుదు గోండ్,ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు కోడప నాగేష్, సోయం విక్రమ్, ఆదివాసి బిరుదు గొండ్ జిల్లా అధ్యక్షులు నైతం శేఖర్, తుడుం దెబ్బ డివిజన్ నాయకులు ఆత్రం మహేందర్,పెందుర్ తులసి రామ్,భీమ్రావు, విట్టల్, మురళీకృష్ణ తది తరులు మరియు దుబార్ పేట్ గ్రామ పటేల్, గ్రామస్తులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అడవులను రక్షించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు - ఎఫ్ డి పి టి శాంతారామ్




**జన్నారం, అక్టోబర్ 27, సూర్య మేజర్ న్యూస్ :**

అటవీ సంపదను కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన బాధ్యత అటవీ సిబ్బందిపై ఉందని,అటవీశాఖ సిబ్బంది అడవులను రక్షించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని ఎఫ్ డి పి టి శాంతారామ్ స్పష్టం చేశారు. ఆదివారం జన్నారం టిడిసిలో జరిగిన అటవీ సిబ్బంది సమావేశంలో మంచిర్యాల డిఎఫ్ఓ శివ్ ఆసీస్ సింగ్, ఎఫ్డిపిటి శాంత రామ్‌లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శాంతారాం మాట్లాడుతూ రాత్రి పగలు అని తేడా లేకుండా సిబ్బంది పెట్రోలింగ్ నిర్వహించాలని, అడవి అంతరించిపోకుండా చూసుకోవాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. తాని మడుగులో జరుగుతున్న టేకు నరికివేతలను అధికారులు పరిశీలించారు. నరికివేతకు గురైన వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపించాలని ఆదేశించారు. అదేవిధంగా అడవుల సంరక్షణతో పాటు పిల్లల్లో వన్యప్రాణులపై అవగాహన పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జన్నారం డివిజన్ పరిధిలో గల పాఠశాల విద్యార్థులకు సీతాకోకచిలుకల సర్వే, అలాగే పక్షుల సర్వే నిర్వహించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలన్నారు.ఈ సమావేశంలో మంచిర్యాల ఫ్లైయింగ్ స్క్వాడ్ రేంజ్ ఆఫీసర్ రమాదేవి, తాల్లపేట్,ఇంధన్ పల్లి రేంజ్ ఆఫీసర్లు సుష్మా రావు, కారం శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదివాసి దండారి దర్బార్ ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే గడ్డ వినోద్



**బెల్లంపల్లి, అక్టోబర్ 27, సూర్య మేజర్ న్యూస్:**

కాసిపేట మండలం దేవాపూర్ గ్రామంలోనీ సల్పల వాగు సమీపంలో వెంకటాద్రి ఆలయంలో ఆదివాసి దండారి దర్బార్ ఉత్సవాలలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి పాల్గొన్నారు.గుస్సాడీ నృత్యాలు, డప్పు వాయిద్యాలతో ఎమ్మెల్యే



వినోద్ కు ఘనంగా స్వాగతం పలికి ఆహ్వానించారు. గిరిజన దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో హాజరై దేవతలకు మొక్కులు సమర్పించారు. తదుపరి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదివాసుల సమస్యలను పరిష్కరించి వారి అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ఆదివాసి సంఘాల నాయకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన దండారీ ఉత్సవాలు

**నార్నూర్ అక్టోబర్ 27 సూర్య మేజర్ న్యూస్**

నార్నూర్ మండల ఎంపల్లి గోండుగుడలో మేహుతుర్ సంప్రదాయ నృత్యం చేస్తున్నా ఆదివాసీ మహిళలు వర్షలు సమృద్ధిగా కూరవాలని పంట దిగుబడులు బాగా పండాలని ఆదివాసీ గిరిజనులు భక్తిశ్రద్ధలతో మేహుతుర్ పూజలు నిర్వహించడం ఆడుతూ పడుతూ మహా పూజలు వేడుకలు ఘనగా నిర్వహించడం అనంతరం వ్యవసాయ పనులను శ్రీ కారం చుట్టునున్నట్టు విత్తనాలు విత్తనున్నట్టు గ్రామం పెద్దలు తెలిపారు పెందోర్ అమృతరావు పెందోర్ జోతిరం పెందోర్ ఆనంద్ రావు పూసం జాంబిరావు మాడవి జల్పత్ కొట్నాక్ భీంరావ్ పూసం లచ్చు పూసం కారును మాడవి యందోరావు మరియు పెందోర్ కలబాయి పెందోర్ దృపాతబాయ్ సేద్మకి లచ్చుబాయి పెందోర్ చంద్రకళ పూసం పారుబాయి పెండర్ , అమృత రావు పటేల్ పెందోర్ అన్నదరావు పూసం జాబిరావ్ కొట్నాక్ భీంరావ్ పెందోర్ చిత్ర పెందోర్ సంతోష్గ్రామం ప్రజలు ఉన్నారు.




## ఆదిలాబాద్



## అమ్మవారి సన్నిధిలో నృత్య అర్చన



**నిర్మల్ ప్రతినిధి అక్టోబర్ 27, సూర్య మేజర్ న్యూస్**

బాసర శ్రీజ్ఞాన సరస్వతి అమ్మవారి క్షేత్రంలో ఆదివారం శ్రీవాగ్దేవి వాద్య సంగీత కళా నృత్య సంస్కృతి సంస్థ ఆధ్వర్యంలో కళాకారులు ప్రదర్శనలు ఇచ్చారు. అమ్మవారి సన్నిధిలోని కోటి గాజుల మండపంలో అమ్మవారికి అర్చన పేరిట కళాకారులు, చిన్నారులు కూచిపూడి, భారత నాట్యాన్ని ప్రదర్శించారు. అనంతరం వారిని ఆలయ ఈఓ విజయ రామారావు సత్కరించి,మెమోంటోలు అందజేశారు. కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ కరాటే జుడో అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక



**నిర్మల్ అక్టోబర్ 27, సూర్య మేజర్ న్యూస్**

స్పోర్ట్స్ కరాటే డో అసోసియేషన్ నూతన కార్యవర్గం ఆదివారం ఎన్నుకొన్నారు. కరాటే, జుడో అసోసియేషన్ అధ్యక్షుడిగా తేజేంద్ర సింగ్ భాటియా, కార్యదర్శిగా అమ్ముల భూషణ్, కోశాధికారిగా కొండాజి శ్రీకాంత్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని రవి, మృణాళిని, రాజ్ కుమార్, వంశీ,చిరంజీవి, మనోహర్, రాజశ్రీ, రాపోలు సుదర్శన్ అభినందించారు.

## బాసర అమ్మవారిని దర్శించుకున్న తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్

**నిర్మల్ ప్రతినిధి అక్టోబర్ 27, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా బాసర శ్రీ సరస్వతి అమ్మవారిని ఆదివారం తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ దర్శించుకున్నారు. ముందుగా ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ అధికారులు, పండితులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పండితులు వేద మంత్రోశ్చరణాల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



### మతోన్మాద దోపిడీ విధానాలకు

# ప్రత్యామ్నాయం మార్క్సిజం అంబేద్కర్ ఆలోచన విధానమే




**● వర్గ సామాజిక ఐక్యతకు నికరంగా నిలబడి పోరాడేది ఎం సి పి ఐ (యు)మాత్రమే ●ఎం సి పి ఐ (యు) పార్టీ జిల్లాకార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్**

బెల్లంపల్లి, అక్టోబర్ 27, సూర్య మేజర్ న్యూస్:


దేశంలో పెట్రేగిపోతున్న మతోన్మాద దోపిడి విధానాలకు ప్రత్యామ్నాయంమార్క్సిజం అంబేద్కర్ ఆలోచన విధానమే ఏకైక మార్గమని అందుకోసం నికరంగా నిలబడి ముందుకు సాగుతున్న పార్టీ ఎం సి పి ఐ (యు) మాత్రమే అని ఎం సి పి ఐ (యు)పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ అన్నారు.ఎం సి పీ ఐ (యు) మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణంలో పార్టీ జిల్లాసహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ అధ్యక్షతన ప్రస్తుత రాజకీయాలు, మార్క్సిజం, అంబేద్కర్ ఆలోచన విధానం అనే అంశంపై ఎం సి పి ఐ (యు) వ్యవస్థాపకులు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ 16వ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన సభలో వారి స్మారక స్థూపం వద్ద వారి చిత్రపటానికి పార్టీ,ప్రజా సంఘాల నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లాకార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,సభ అధ్యక్షులు పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ 77 సంవత్సరాల స్వాతంత్ర భారత దేశంలో ఆకలి, దారిద్రం. నిరుద్యోగం. ఆత్మహత్యలు,అత్యాచారాలు, హింసతోపాటు కుల-మత బేధాలు, ప్రాంతీయ తత్వాలను పాలకవర్గాలు అనైతిక రాజకీయ విధానాలతో పెంచి పోషిస్తూ సెక్యులర్ పేరుతో కాంగ్రెస్ పార్టీ దేశాన్ని సుదీర్ఘ కాలం పాలించిన ఆర్థిక దోపిడితో పాటు కులమత తత్వాలను పెంచి పోషించిందని, ఆర్ఎస్ఎస్ భావజాలంతో మూడోసారి కేంద్రాన్ని పాలిస్తున్న బిజెపి కూడా తన మత భావాజాలన్నీ పెంపొందించుకుంటూ మైనార్టీ మతాలపై,దళిత,గిరిజన, అట్టడుగు వర్గాలపై మనువాద పాలన పేరుతో దాడులకు పూనుకుంటూ వస్తుందని,గత పాలకవర్గం లాగానే కార్పొరేట్, పెట్టుబడుదారి వర్గాలకు దేశ సంపదను ఆదాని, అంబానీలకు కట్టబెట్టిందని ,తన మతోన్మాద పెట్టుబడుదారి,ఆర్థిక విధానాలను ప్రశ్నించిన వారిపై పాసీజంతోదురాహంకారపూరితమైన ఉన్మాదా చర్యలకు పూనుకుంటుందని,ఎన్నికల కమిషన్, న్యాయవ్యవస్థ, లాంటి స్వతంత్ర వ్యవస్థలను తన గుప్పిట్లో పెట్టుకొని దేశ రాజకీయ వ్యవస్థలను కలుషితం చేస్తుందని,భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉన్నదని,ఒకే దేశం,ఒకే మతం,ఒకే భాష అంటూ ఒకే ఎన్నికల పేరుతో జమిలి ఎన్నికల విధానానికి ఒడిగట్టి ప్రజాస్వామ్య విలువలను,రాజ్యాంగ విలువలను సమాధి చేస్తుందని, అనేక ఆంక్షల నేపథ్యంలో సాధించుకున్న మన తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన గత బిఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ కూడా రాష్ట్ర అభివృద్ధి పేరుతో కేంద్రంలోని బిజెపి చేసిన తప్పుడు చట్టాలను ప్రజా వ్యతిరేక విధాలను బలపరుస్తున్నాయని, కేంద్రంలోని బిజెపి అనుసరిస్తున్న పాసిస్ట్,మనువాద విధానాలకు, సెక్యులర్ ముసుగులో ఉన్న కాంగ్రెస్ విధానాలకు వ్యతిరేకంగా కార్పొరేట్, పెట్టుబడిదారీ ఆర్థిక విధానాలను కొనసాగిస్తున్న దోపిడి వర్గాల పాలనలో సమస్త హక్కులు కోల్పోతున్న శ్రామిక వర్గ ఐక్య పోరాటాల బలోపేతానికి మార్క్సిజమే మార్గదిశగా, తరతరాలుగా అసమానలతో అణిగిమనిగి ఉన్న భారత సమాజాన్ని అంబేద్కర్ ఆలోచన విధానంతో నిర్మూలించే దిశగా రాజకీయ ఆర్థిక సామాజిసమానత్వాన్ని బహుజనులకు రాజ్యాధికారాన్ని సాదించేందుకు ఎంసిపిఐ (యు) పార్టీ ముందుండి పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్,మండల కార్యదర్శి సతీష్,మహిళ సమాఖ్య నాయకులు కాంపల్లి రాధ,దుర్గం లక్ష్మి, కామెర పద్మ, యువజన విద్యార్థి నాయకులు నరేష్, శేఖర్, సాయి, రాం మహేష్, ఆకాష్, అరుణ్ వివిధ మండలాల నాయకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కోనంపేట ప్రజలకు తీరనున్న రోడ్డు సమస్య

### దశాబ్దాల కళ చిరకాల కోరిక

**బెల్లంపల్లి, అక్టోబర్ 27, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నల మండల కేంద్రంలోని నుండి కోనంపేట వరకు 2 కోట్ల 43 లక్షల బీటీ రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా



బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి హాజరయ్యారు. కొబ్బరికాయ కొట్టి, భూమి పూజచేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని మండలాలలో ఉన్న సమస్యలన్నీటిని పరిష్కరిస్తూ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామన్నారు. అనంతరం నెన్నల మండలంలోని మన్నెగూడెం గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ పనులు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

### కోమురం భీం వర్ధంతి

## కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**తిర్యాణి,సూర్య మేజర్ న్యూస్**



తిర్యానీ మండల కేంద్రంలో ఈనెల 29వ తేదీ మంగళవారం రోజున నిర్వహించే కోమురం భీం 84వ వర్ధంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కొమరం భీమ్ వర్ధంతి కార్యక్రమ నిర్వాహక అధ్యక్షులు కుర్సెంగా బాధిరావు, ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని 9 తెగలకు సంబంధించిన ఆదివాసిలు,ఆదివాసి సంఘాల నాయకులు, గిరిజ నేతరులు ప్రజాప్రతినిధులు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రాలను ఇప్పటికే అన్ని సంఘాల నాయకులకు అందించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంఘాల నాయకులు ఆదివాసులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో ప్రారంభమైన దండారీ ఉత్సవాలు

**నార్నూర్ అక్టోబర్ 27 సూర్య మేజర్ న్యూస్**

నార్నూర్ మండలం మార్పగూడ దేవారిగూడ మరియు బావనిగూడ ఆదివాసీ గూడెల్లో ఆదివారం భోగి పూజ చేసి ఉత్సవాలను ప్రారంభించారు.ఆదివాసీ గూడాల్లో అంగరంగ వైభవంగా దండిగా సాగే దండారి పండుగ సంబరం మొదలైంది.



డప్పుల దరువులు , గజ్జెల మోతలు , గుస్సాడీ నృత్యాలతో. దండారి అంటేనే ఆదివాసీ గూడేల్లో సంబరాల వేడుక. యేటా ఆదివాసులు అత్యంత భక్తిశ్రద్ధలతో కొలిచే ఆరాధ్య దేవత 'ఏత్మాసార్ పేన్' పేరిట చేసే ప్రత్యేక పండుగతో దండారి పండుగ ప్రారంభమవుతుంది. దీపావళికి ముందు భోగి పండుగతో ప్రారంభమై.. కొలబొడితో పండుగ ముగిస్తుంది. పక్షం రోజుల పాటు సాగే ఈ వేడుక తరతరాల సంప్రదాయాన్ని కొనసాగించే అద్భుత పండుగగా నిలుస్తోంది. డప్పుల దరువులు, గజ్జెల మోతలతో యువ కులు నృత్యాలు చేశారు. తొమ్మిది రోజుల పాటు జరుపుకొనే ఈ ఉత్సవాలు దీపావళి వేడుకలను పురస్కరించుకుని కొల బోడి అనే కార్యక్రమంతో ముగింపు పలుకుతారు.

# గజేందర్ కు ఘనసన్మానం

**నిర్మల్ అక్టోబర్ 27, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమితులైన గదేవర్ గజేందర్ ను ఆదివారం స్థానిక గెస్ట్ హౌస్ లో సహాయ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సహాయ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## బెల్లంపల్లి పట్టణ గంగపుత్ర సంఘం కమిటీ ఎన్నిక

**బెల్లంపల్లి, అక్టోబర్ 27, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణ గంగపుత్ర సంఘం కమిటీని ఆదివారం రోజున ఎన్నికున్నారు.బెల్లంపల్లి పట్టణంలోని తిలక్ మైదానంలో నిర్వహించిన ఎన్నికలలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వంగళ చక్రపాణి, కార్యదర్శులుగా మాదరబోయిన మల్లేష్, దామెర




విజయ్ కుమార్ లను నియామకం చేశారు. ఎన్నికల కమిటీ చైర్మన్ దామెర సదానందం, సంఘం మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షుడు డోలి సుధాకర్, చీఫ్ అడ్వైజర్ బాసబోయిన పోతరాజు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఎన్నికైన నూతన కమిటీ మాట్లాడుతూ గంగపుత్ర సంఘం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని స్పష్టం చేశారు. నూతన గంగపుత్ర సంఘం భవనం నిర్మాణం పూర్తి కావడానికి తమ తోడ్పాటునందిస్తామని వెల్లడించారు.

## ఆపదలో ఉన్నవారికి ఎర్ర రక్తకణాలు దానం చేసిన దిలీప్

**భైంసా టౌన్,అక్టోబర్ 27,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని సాక్షి మెటర్నిటీ హాస్పిటల్ లో రావళిక అనే పేషంట్ కు రక్తం తక్కువ అవడం వలన డాక్టర్ పద్మావతి చెప్పగానే బ్లడ్ డోనర్స్ గ్రూపులో పోస్ట్ చేసిన వెంటనే సమాజ సేవ కోసం ఎప్పుడు ముందు ఉండే దిలిప్ విషయం తెలుసుకొని వెంటనే స్పందించి జీవన్దాన్ రక్తనిధి కేంద్రానికి వచ్చి తన అమూల్యమైన ఏబీ పాజిటివ్ ఎర్ర రక్తకణాలు ఇచ్చి ఒక నిండు ప్రాణాన్ని కాపాడడం జరిగింది.అత్యవసర సమయంలో రక్తదానం చేసిన దిలీప్ ను రోగి బంధువులు,ఆసుపత్రి సిబ్బంది,సురేష్ బ్లడ్ గ్రూప్ అధినేత సురేష్ అభినందనలు తెలియజేశారు.



నేటి దినపత్రిక సూర్య

సోమవారం 28 అక్టోబర్ 2024

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పేరెంట్స్ మీటింగ్



**లక్షెట్టిపేట్, అక్టోబర్ 27, సూర్య మేజర్ న్యూస్:**
ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం పేరెంట్స్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశానికి కాంగ్రెస్ యువజన అధ్యక్షులు రాందేని వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. అందరూ మంచిగా చదువుకొని తల్లిదండ్రుల పేర్లు తీసుకురావాలని కోరారు. ఏమైన సమస్యలు ఉంటే ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ తోట రమేష్, మష్కం వెంకటేశం, వార్డెన్ వెంకటేశం హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బస్ షెల్టర్‌ను ప్రారంభించిన ఎంపీ నగేష్

**ఉట్నూర్, అక్టోబర్ 27, సూర్య మేజర్ న్యూస్:**



ఉట్నూర్ మండలంలోని నాగపూర్ గ్రామం వద్ద నిర్మించిన నూతన బస్సు షెల్డర్‌ను ఆదివారం ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యుడు గెడం నగేష్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం బస్సు షెల్డర్ ను నిర్మించడం అభినందనీయమన్నారు. అలాగే జిల్లాలో రావణ వ్యవస్థ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. అనంతరం ఎంపీని గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. క్రమంలో బిజెపి రాష్ట్ర నాయకుడు రితేష్ రాథోడ్, జగన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

**నిర్మల్ ప్రతినిధి అక్టోబర్ 27, సూర్య మేజర్ న్యూస్:**
డీఎస్సీ - 2024 లో నూతనంగా ఎంపికై ఉపాధ్యాయ వృత్తిలోకి వచ్చిన 6 గురు ఉపాధ్యాయులను చించోలి(బి) గ్రామస్తులు ఘనంగా



సన్మానించారు. సారంగపూర్ మండలం చించోలి (బి) గ్రామంలో ఒకేసారి ఆరుగురు ఉపాధ్యాయులుగా ఎంపికవడం తమ గ్రామానికి గర్వకారణం అని, తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లో ఉందని, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే అని గ్రామస్తులు కొనియాడారు. అనంతరం ఎంపికైన ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నల్ల రాంశంకర్ రెడ్డి, వెంకటేష్, నారాయణ, గణేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొమురం భీం విగ్రహం ఏర్పాటు అభినందనీయం

**ఉట్నూర్, అక్టోబర్ 27, సూర్య మేజర్ న్యూస్:**
ఆదివాసీ ప్రజల హక్కుల కోసం పోరాడిన కొమురం భీం గురించి భవిష్యతరాలకు తెలిసేలా విగ్రహాలు ఏర్పాటు చేయడం అభినందనీయం అని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జీ ఆత్రం సుగుణక్క అన్నారు. ఉట్నూర్ మండలంలోని



దొంగచింత గ్రామములో ఏర్పాటు చేసిన నూతన కొమురం భీం విగ్రహాన్ని ఆదివారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ కుమ్రం భీం 'జల్, జంగిల్, జమీన్' నినాదంతో పోరాటం చేసి వీరమరణం పొందారని గుర్తు చేశారు. భీం పోరాటాలు, అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తి నేటి తరాలకు అవసరం అన్నారు. ఈకార్యక్రమంలో ఆదివాసీ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా కొమురం భీం వర్ధంతి

**కౌటాల, అక్టోబర్ 27, సూర్య మేజర్ న్యూస్:**
వీర్దండి గ్రామంలో ఆదివాసుల ఆరాధ్య దైవం కొమురం భీం వర్ధంతిని ఆదివారం ఆదివాసీలు ఘనంగా నిర్వహించారు. ఆదివాసీ సంప్రదాయ ప్రకారం పూజలు నిర్వహించి భీం విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఉమ్మడి



ఆదిలాబాద్ జిల్లా డిసిఎంఎస్ వైస్ చైర్మన్ కొమురం మంతయ్య మాట్లాడుతూ జల్, జంగల్, జమిన్ కోసం పోరాడిన యోధుడు భీం అని ప్రతి ఒక్కరూ కుమురం భీం ని ఆదర్శంగా తీసుకోని వారి అడుగుజాడల్లో నడిచి భీం పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాడవి రేణుక, ఉపసర్పంచ్ బండు, పోచాని టీచర్, గ్రామ పెద్దలు పరిచకే రామచందర్, ఆత్రం నాందేవ్, మడపతి మరోతి గ్రామస్తులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీ సభ్యత్వ నమోదు ఇంచార్జ్ గా హరిప్రసాద్

**ఉట్నూర్, అక్టోబర్ 27, సూర్య మేజర్ న్యూస్:**
ఉట్నూర్ మండల కేంద్రానికి చెందిన బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు టేకం హరిప్రసాద్ ఖానాపూర్ నియోజకవర్గ గిరిజన మోర్చా సభ్యత్వ నమోదు ఇన్చార్జిగా నియమితులయ్యారు. ఈసందర్భంగా రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షుడు కళ్యాణ్ ఉత్తర్వులు జారీ చేశారు. హరిప్రసాద్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో నియోజకవర్గ సభ్యత్వ నమోదు బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు. అలాగే నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో బీజేపీ పార్టీని బాలోపేతం చేసి అన్నీ ఎన్నికల్లో గెలిచేలా కృషి చేస్తానన్నారు.



## చిన్న బాబు చికిత్సకు ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక చేయూత



**రామకృష్ణాపూర్, అక్టోబర్ 27, సూర్య మేజర్ న్యూస్:**
రామకృష్ణాపూర్ ప్రాంత నివాసి అయిన చేతి శ్యామ్-శైలజ దంపతుల చిన్న కుమారుడు దుర్గ వరుణ్ వయసు మూడు సంవత్సరాలు అతడు వారం రోజుల క్రితం ప్రమాదవశాత్తు వేడిగా ఉన్న పెద్ద సాంబార్ పాత్రలో పడగా, ఒళ్లంతా తీవ్ర గాయాలు అయినాయి, గత వారం రోజుల నుంచి మంచిర్యాలలోని మాతా శిశు పిల్లల హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. బాబు ఆరోగ్య పరిస్థితి ఇబ్బందిగా ఉంది. వైద్య ఖర్చుల కోసం ప్రతిరోజు 30 నుంచి 40 వేల రూపాయలు ఖర్చవుతుంది. పేద కుటుంబం కావడంతో శ్యామ్ కి ఇది శక్తికి మించిన భారం అవుతున్నది.. ఈ విషయం తెలుసుకున్న ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు చేతి శ్యామ్ కుటుంబానికి (20,000/-) ఇరవై వేల రూపాయల ఆర్థిక సహాయం చెక్ రూపంలో అందించడం జరిగింది. ఇంకా ఎవరైనా దాతలు ఉంటే స్పందించి ఎకౌంట్ నెంబర్ 62182861153 . రామకృష్ణాపూర్ బ్రాంచ్ కోడ్ (ఐఎఫ్ఎస్ఈ) ఎస్‌బిఐఎస్ 0020895 ఈ అకౌంట్ నెంబర్ కి అమౌంట్ పంపించగలరు. ఫోన్ పే కానీ గూగుల్ పే కానీ 9642330742 (చేతి శ్యామ్) నెంబర్ కి పంపించి ఆ చిన్న బాబు ప్రాణాన్ని కాపాడగలరని ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పత్రికా ప్రకటన ద్వారా పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు సట్ల మహేందర్, అధ్యక్షుడు కాయం తిరుపతి, సభ్యులు జెట్టి శ్రీనివాస్, బండారి భూమేష్, బీనవేన సంపత్, మోటం తిరుపతి, బొక్కల తిరుపతి, ఈ వెంకటేష్ లు పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్ పై సెమినార్, వర్క్ షాప్

**నస్పూర్, అక్టోబర్ 27, సూర్య మేజర్ న్యూస్:**
మంచిర్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నస్పూర్ లోని శ్రీ సాధన స్పోర్ట్స్ అండ్ డిఫెన్స్ అకాడమీ లో ఆదివారం అథ్లెటిక్స్ పై సెమినార్, వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎం.సాంబమూర్తి, ఈగ మారయ్య, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస రాజు ముఖ్య అతిధులుగా హాజరైనారు. అథ్లెటిక్స్ ఎన్ఐసి కోచులు ఎం.విద్యాసాగర్, జి.అనిల్ కుమార్, ఎం.సంతోష్‌లు పాల్గొని అథ్లెటిక్స్ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ మోడిఫికేషన్ రూల్స్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాధన స్పోర్ట్స్ అండ్ డిఫెన్స్ అకాడమీ చైర్మన్ పెంచాల శ్రీధర్, జిల్లా నుంచి 80 మంది పీఈటీలు, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.



## ఘనంగా చైతన్య హై స్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**రామకృష్ణాపూర్, అక్టోబర్ 27, సూర్య మేజర్ న్యూస్:** 22 ఏళ్ళ తర్వాత వాట్సాప్ వేదిక పుణ్యమా అని ఆ బాల్య స్నేహితులు ఒక్కటయ్యారు. ఒకరినొకరు చూసుకున్న ఆనందంలో తబ్బుబ్బయి చిన్ననాటి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. తాము కలిసి చదువుకున్న తరగతి గదులు, తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులు, తాము ఆడుకున్న పాఠశాల పరిసరాలు తనివితీరా చూసుకొని గత కాలపు అనుభూతులను స్నేహితులతో పంచుకొని అంతులేని ఆనందాన్ని పంచుకున్నారు. మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం రామకృష్ణాపూర్ లోని చైతన్య హై స్కూల్ పాఠశాలలో 2001-2002 విద్యా సంవత్సరం నాటి పూర్వ విద్యార్థులు ఆదివారం రోజున పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయికను ఆర్ కె సి ఓ ఏ క్లబ్ లో ఘనంగా నిర్వహించారు. ఇరవై రెండు ఏళ్ల



తర్వాత వారు చదువుకున్న వారందరినీ కలుసుకుని ఆనందంగా గడిపారు. వాట్సప్ వేదికగా గత 4 నెలల నుండి మిత్రులందరూ ఒకరినొకరు పరిచయం చేసుకుని ఈ కార్యక్రమం నిర్వహించుకున్నారు. అప్పట్లో వారికి విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులను సాదరంగా ఆహ్వానించారు. చదువు అనంతరం వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారు ఒకరోజు ముందుగానే గ్రామాలకు చేరుకున్నారు. ఎన్నో ఏళ్ల తర్వాత ఒకరినొకరు కలుసుకుని మధుర జ్ఞాపకాలను తలుచుకుంటూ సంతోషంగా గడిపారు. చిన్ననాటి మిత్రులు తాము చదువుకునే రోజులు... చేసిన అల్లరి... స్నేహితుల కోసం చేసే ఫైటింగ్లు... వారితో కలిసి ఆడిన ఆటలు... చిన్న చిన్న గ్యాంగ్లు... ఇలా గడిచిన మధురమైన రోజుల్ని మళ్ళీ మళ్ళీ గుర్తు చేసుకుంటూ తమ అనుభూతుల్ని పంచుకున్నారు. తమకు చదువు చెప్పిన గురువులను ఘనంగా సత్కరించి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తమ లాంటి ఎంతో మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి, తీర్చిదిద్దిన గురువులను సన్మానించుకోవడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం మృతి చెందిన గురువులు, స్నేహితులకు నివాళులు అర్పిస్తూ మౌనం పాటించారు. పూర్వపు ఉపాధ్యాయులు హెడమాస్టర్ అర్జయ్య, ఉపాధ్యాయులు చిన్న, కుమార్ సురేందర్, ఒద్దాల శ్రీనివాస్, పద్మజ, నయోమి, యోహాను, శంకర్, శ్రీనివాస్ లను ఘనంగా పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## అమ్మకు ఆత్మీయతతో బిడ్డకు ప్రేమతో ...102 అంబులెన్స్ను ఉపయోగించుకోవాలి

**బైంసా,27అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్** బైంసా మండల కేంద్రంలోని 102 వాహనం బాలింతలకు,అమ్మకు ఆత్మీయతతో బిడ్డకు ప్రేమతో 102 వాహనాన్ని ప్రారంభించబడినది. ఈ వాహనాన్ని ఎంతో మంది బాలింతలు,గర్భిణి స్త్రీలు రవాణా సౌకర్యానికి ఉపయోగించుకుంటున్నారు. ప్రైవేటు వాహనాలు ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోతున్న పేదలకి వరంగా మారిన 102 అంబులెన్స్ వాహనంలో ఒక్క పైసా కూడా ఖర్చు లేకుండా ఉచితంగా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వస్తుందని నిర్మల్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ మధుకుమార్,ఈఏంటీ లింగ చారి తెలిపారు.



భారీ పరిశ్రమల శాఖ సంప్రదింపుల కమిటీ

## సభ్యులుగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ

- హర్షం వ్యక్తం చేసిన పట్టణ కాంగ్రెస్ నాయకులు



**మందమర్రి, అక్టోబర్ 27, సూర్య మేజర్ న్యూస్.** కేంద్ర మంత్రిత్వ శాఖల సంప్రదింపుల కమిటీలో కేంద్ర భారీ పరిశ్రమల శాఖ సంప్రదింపుల కమిటీ సభ్యులుగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ చోటు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులుగా వంశీకృష్ణ ఎన్నికైనందుకుగాను పట్టణ కాంగ్రెస్ నాయకులు పట్టణంలోని జయశంకర్ చౌరస్తా వద్ద హర్షం వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల్లో చేపట్టాల్సిన మార్పులు చేర్పుల గురించి ఎంపీల సూచనలు సలహాలు తీసుకోవడానికి ఈ వేదికలు ప్రభుత్వానికి ఉపయోగపడతాయని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మందమర్రి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సొతుకు సుదర్శన్, మంద తిరుమల్ రెడ్డి, రంజిత్ గౌడ్, బూడిద శంకర్, పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఓటరు నమోదు



**మందమర్రి, అక్టోబర్ 27, సూర్య మేజర్ న్యూస్.** తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలకు రంగం సిద్ధమైన నేపథ్యంలో పట్టణంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ నాయకులు పెద్దపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఓటరు నమోదు కార్యక్రమం చేపట్టారు. ఆదివారం పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయం ఎదుట గల శ్రీ వెంకటేశ్వర ఇంటర్నెట్ జిరాక్స్ సెంటర్ వద్ద పట్టబద్రుల ఓటర్ నమోదు కార్యక్రమాన్ని సత్యనారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 150 మంది ఉన్నత విద్యావంతులు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్యావంతులు సామాజిక దృక్పథం కలిగిన వారిని ఎమ్మెల్సీలుగా ఎన్నుకోవాలని, డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరు తమ ఓటును నమోదు చేసుకోవాలని, ప్రజాస్వామ్యానికి తొలిమెట్టు ఓటరు అని ప్రతి ఒక్క పట్టబద్రులు తమ ఓటు హక్కును నమోదు చేసుకొని రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొత్కు సుదర్శన్, పాత వీరస్వామి, రామటెంకి దుర్గరాజు, కుమారస్వామి, ముల్కల రాజేంద్రప్రసాద్, సాదుల విద్యాసాగర్, ఎండి ఆఫీస్, తోట గౌరయ్య, గాజుల శంకరయ్య, చంద్రకాంత్, బైరాజు శ్రీనివాస్, లక్ష్మణ్, దేవి నరసయ్య, నతారి రాజేందర్, రాగుల సతీష్, ఎండి ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ కరాటే జుడో అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

**నిర్మల్ అక్టోబర్ 27, సూర్య మేజర్ న్యూస్** స్పోర్ట్స్ కరాటే డో అసోసియేషన్ నూతన కార్యవర్గం ఆదివారం ఎన్నుకొన్నారు. కరాటే డో అసోసియేషన్ అధ్యక్షుడిగా తేజేంద్ర సింగ్ భాటియా, కార్యదర్శిగా అమ్ముల భూషణ్, కోశాధికారిగా కొండాజి శ్రీకాంత్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని రవి, మృణాళిని, రాజ్ కుమార్, వంశీ, చిరంజీవి, మనోహర్, రాజశ్రీ, రాపోలు సుదర్శన్ అభినందించారు.

ఏఐటియుసి ఆవిర్భావ దినోత్సవంను

## విజయవంతం చేయాలి




**భైంసా టౌన్,అక్టోబర్ 27,సూర్య మేజర్ న్యూస్** ఏఐటియుసి ఆధ్వర్యంలో భైంసా పట్టణంలో కామ్రేడ్ పెందిరి ముత్యం,జిల్లా సహాయ కార్యదర్శి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి ఎస్. విలాస్ కామ్రేడ్ ముఖ్య అతిథిగా హాజరైనారు. విలాస్ మాట్లాడుతూ ఈ నెల 31న ఏఐటియుసి 105 వ ఆవిర్భావ దినోత్సవంను విజయవంతం చేయాలనీ పిలుపు ఇచ్చారు. 1920వ సంత్సరంలో లాజపత్రాయ్ పజాబ్ కేసరి అధ్యక్షతన ఏర్పడిందని అన్నారు. బ్రిటిష్ పరిపాలనలోనే 37 చట్టాలను పోరాటాలతో సాధించిన ఘనత ఏఐటియుసికి ఉందని అన్నారు. ఏఐటియుసి వ్యవస్థపాక దినోత్సవం 31 అక్టోబర్న యూనియన్ కార్యాలయంలో పతక ఆవిష్కరణ చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో కామ్రేడ్ బి. శివాజీ,ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి లక్ష్మణ్,గంగాధర్,విట్టల్,సోమేశ్,జె. రాములు,తదితరులు పాల్గొన్నారు.

కుచులాపూర్ లో ఎమ్మెల్యే చే

## స్టీల్ బ్యాంక్ ప్రారంభోత్సవం

**బోథ్, అక్టోబర్ 27,సూర్య మేజర్ న్యూస్** బోథ్ మండలకేంద్రంలోని కుచులాపూర్ గ్రామంలో సోమవారం ఉదయం ఇంద్ర మహిళా శక్తి కార్యక్రమం అమల్లో భాగంగా విజయ



స్టీల్ బ్యాంక్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి బోథ్ శాసనసభ్యులు అనిల్ జాదవ్ బోథ్ మార్కెట్ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి స్థానిక తహసిల్దార్ సుభాష్ చంద్ర ఎంపీడీవో జీవన్ రెడ్డి మండల సమాఖ్య అధ్యక్షురాలు ప్రమీల టీజీబీ బోథ్ బ్యాంక్ మేనేజర్ ఫణిందర్ విడిసి అధ్యక్షుల ఐకెపి సిబ్బంది స్వయం సహాయక సంఘం సభ్యులు గ్రామస్తులు హాజరవుతున్నారు. కాబట్టి ఈ కార్యక్రమాన్ని అందరూ విజయవంతం చేయాలని బోథ్ మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు తోడిశెట్టి ప్రమీల కోరారు.

## ప్రారంభమైన దండారీ ఉత్సవాలు

**నార్నూర్ అక్టోబర్ 27 సూర్య మేజర్ న్యూస్** నార్నూర్ మండల ఎంపల్లి గోందుగుడలో మేహుతుర్ సంప్రదాయ నృత్యం చేస్తున్నా ఆదివాసీ మహిళలు వర్షలు సమృద్ధిగా కూరవాలని పంట దిగుబడులు బాగా పండాలని ఆదివాసీ గిరిజనులు భక్తిశ్రద్ధలతో మేహుతుర్ పూజలు నిర్వహించడం ఆడుతూ పడుతూ మహ పూజలు వేడుకలు ఘనగా నిర్వహించడం అనంతరం వ్యవసాయ పనులను శ్రీ కారం చుట్టునున్నట్టు విత్తనాలు విత్తనున్నట్టు గ్రామం పెద్దలు తెలిపారు పెందోర్ అమృతరావు పెందోర్ జోతిరం పెందోర్ ఆనంద్ రావు పూసం జాంబిరావు మాడవి జల్పత్ కొట్నాక్ భీంరావ్ పూసం లచ్చు పూసం కారును మాడవి యందోరావు మరియు పెందోర్ కలబాయి పెందోర్ ద్రుపాతబాయ్ సేద్మకి లచ్చుబాయి పెందోర్ చంద్రకళ పూసం పారుబాయి పెందర్ , అమృత రావు పటేల్ పెందోర్ అన్నదరావు పూసం జాబిరావ్ కొట్నాక్ భీంరావ్ పెందోర్ చిత్ర పెందోర్ సంతోష్గామం ప్రజలు ఉన్నారు.